౨వ పాఠం ఆగష్టు 22-28

# ప్రేమ యొక్క నడిపింపులో సువార్త పరిచర్య

**సబ్బాతు మధ్యాహ్నము : ఆగష్టు 22**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : 2కొరింథి 1:3-14; 2కొరింథి 2:17; 2కొరింథి 4:2; 1కొరింథి 16:5-7; 2కొరింథి 7:5-13; 2కొరింథి 2:5-17.**

**కంఠతవచనం: "మీకు దు:ఖము కలుగవలెనని కాదు గాని, మీ యెడల నాకు కలిగియున్న అత్యధికమైన ప్రేమను మీరు తెలిసికొనవలెనని నిండు శ్రమతోను మనోవేదనతోను ఎంతో కన్నీరు విడుచుచు మీకు వ్రాసితిని" (2కొరింథి 2:4).**

అపొస్తలుడైన పౌలు యొక్క జీవితం అన్ని వేళలా సులభంగా సాగిపోలేదు. ఆయనను చెరసాలలో బంధించారు. చంపేస్తామని బెదిరించారు. ఇటువంటి ప్రమాదకరమైన పరిస్థితులన్నింటిని ఎదుర్కొన్నాడు. ఆయన ఎదుర్కొనిన శిక్షలను గూర్చి ఆయన మాటలలోనే విందాము. "యూదుల నుండి ఒకటి తక్కువ నలభై దెబ్బలు తింటిని. ముమ్మారు బెత్తములతో కొట్టబడితిని. ఒకసారి రాళ్ళతో కొట్టబడితిని. ముమ్మారు ఓడ పగిలి శ్రమపడితిని. ఒకరాత్రింబగళ్ళు సముద్రములో గడిపితిని. అనేక పర్యాయములు ప్రయాణములలోను, నదులవలనైన ఆపదలలోను పట్టణములో ఆపదలలోను, అరణ్యములో ఆపదలలోను, సముద్రములో ఆపదలలోను, కపట సహోదరుల వలన ఆపదలలోను ఉంటిని. ప్రయాసతోను కష్టములతోను, తరచుగా జాగరణములతోను, ఆకలి దప్పులతోను, తరచుగా ఉపవాసములతోను, చలితోను, దిగంబరత్వముతోను ఉంటిని. ఇంకను చెప్పవలసినవి అనేకములున్నవి. ఇవియును గాక సంఘములన్నిటిని గూర్చిన చింతయుకలదు. ఈ భారము దినదినమును నాకు కలుగుచున్నది" (2కొరింథి 11:24-28).

పౌలు కొరింథీయులకు వ్రాసిన పత్రికలో అక్కడున్న క్రైస్తవ సంఘము యెడల ఆయనకున్న లోతైన భారమును గూర్చి ప్రయాస పడినట్లు మనము చూస్తున్నాము. అయినప్పటికి వీటన్నింటి మధ్యన కొరింథీయుల యెడల ఆయనకున్న ప్రేమ మరువరానిది. క్రీస్తు ప్రేమ మన యెడల ఏ రీతిగా ఉన్నదో పౌలు కూడా సంఘములమీద ఉన్న ప్రేమ చాలా ఉన్నతమైనది. మన యెడల యేసుకున్న ప్రేమనే బయలుపర్చుటకు పౌలు యేసు యొద్దనుండి ఆయన ప్రేమను నేర్చుకొని తరువాత అటువంటి ప్రేమనే పౌలు కొరింథులో ఉన్న సంఘముల యెడల చూపించెను. (2కొరింథి 5:14 మరియు 1కొరింథి 11:1 కూడా చూడుడి).

– ఆగష్టు 28, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతుబడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం ఆగష్టు 23

## కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట

**2కొరింథీ 1:3-7 చదువుడి. కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలని పౌలు యొక్క నిర్ణయానికి కారణము ఏమిటి?**

శ్రమలను ఎదుర్కొనుచున్న వారిని దేవుడనుగ్రహించు ఓదార్పును బట్టి పౌలు వందనస్తుడైయుండెను. ఈ వాక్యములో ఉన్న క్రియా పదము "పారాకేలియో" (ఆదరణనిచ్చుట) మరియు విశేష్యము "పారాక్లిసిస్" (ఆదరణ) ఈ రెండు పదాలు కలిపి పదిసార్లు వాడబడెను. 2కొరింథిలో వాడిన అన్ని క్రియా పదములు మరియు విశేష్యములు 29 సార్లు వాడబడగా ఈ రెండు పదములు 10సార్లు వాడబడెను. అనగా మూడవ వంతు వాడబడెను. దేవుడు ఇక్కడ కనికరము ఆదరణ చూపు తండ్రిగా చిత్రీకరింపబడెను (2కొరింథి 1:3,4).

దేవుని నుండి పొందే ఆదరణ దానిని పొందిన వారి యొద్దనే ఉంచుకొనకూడదు (2కొరింథి 1:4,5). అట్టి వారికి దేవుని ఆదరణ దొరుకుతుంది. అటువంటి వారు మాత్రమే గాయపడిన ఇతరులను గుర్తించి వారిని దేవుని ద్వారా వారు పొందిన ఆదరణను పంచుకుంటారు.

పౌలు తాను ఎన్నో శ్రమలను అనుభవించినపుడు, దేవుడు తనను ఆదరించెను గనుక ఇతరులు శ్రమలను ఎదుర్కొన్నపుడు పౌలు వారిని ఆదరించగలిగెను. "మేము శ్రమ పొందినను, అది మీకు ఆదరణ మరియు రక్షణ కలుగునిమిత్తము పొందితిమి. మేము ఆదరణ పొందినను అది మీ ఆదరణ కొరకై పొందుదుము" (2కొరింథి 1:6) ప్రేమంటే ఇదే.

**2కొరింథి 1:8-11లో పౌలు దేనికొరకు స్తుతులు చెల్లించాడు?**

పౌలు తాను ఎదుర్కొనిన శ్రమలను గూర్చి మాట్లాడుతూ "మేము బ్రతుకుదుమను నమ్మకము లేక యుండునట్లుగా, మా శక్తికి మించిన అత్యధిక భారము వలన కృంగిపోతిమి" (2కొరింథి 1:8) పునరుత్థానము వారికున్న ఏకైక నిరీక్షణ అని కొన్ని ఘడియలు అనుకునేవారు. అయితే దేవుడు వారిని మరణ భయము నుండి విడిపించిన తరువాత (2కొరింథి 1:8) అక్కడున్న పరిస్థితి మారిపోయెడిది (2కొరింథి 1:10) వారు అనుమానము లేని నిరీక్షణను కలిగియుండేవారు. అప్పుడు దేవుడు మరొకసారి ప్రమాదమునుండి కాపాడేవాడు (2కొరింథి 1:10) గత కాలములో దేవుడనుగ్రహించిన విజయాలను బట్టి, భవిష్యత్తులో మనకు కూడా అదే దేవుడు విజయాలను అనుగ్రహిస్తాడని మనకు నమ్మకమును ఆయనే అనుగ్రహిస్తాడు. ఆయన యందు నమ్మకముంచమని బోధించుటకు దేవుడు బాధలను ఉపయోగిస్తాడు. ఆత్మీయముగా మనము బలపర్చుబడుటకు కష్ట సమయాలు మనలను నడిపిస్తాయి. అవి మనము దేవునికి దగ్గరగా చేరుటకు సహాయపడును. పౌలు చెల్లించే కృతజ్ఞతా స్తుతులలో మధ్యవర్తిత్వ ప్రార్థనా శక్తి కూడా ఇమిడియున్నది. దేవుని యొక్క విడుదలను బట్టి కృతజ్ఞతా భావముతో నింపబడుదుము (2కొరింథీ 1:11).

**ఏదో ఒక రీతిలో మనమందరము శ్రమలకు గురవుతూ ఉంటాము. వాటిని ఎదుర్కొనుటకు ఏది సహాయకారిగా ఉంటుందని మీరు కనుగొన్నారు?**

సోమవారం ఆగష్టు 24

## నిరాడంబరత మరియు నిష్కాపట్యము

పౌలు శ్రమలను ఎదుర్కొన్నపుడు దేవుని యొద్ద నుండి ఆదరణ పొందియునట్లు కొరింథీయులు కూడా శ్రమలను ఎదుర్కొన్నపుడు ఆయన వారిని ఓదార్చెను. ఆదరించెను. (2కొరింథి 1:1-11) అని నిన్నటి పాఠములో చదివితిమి. నేడు కొరింథు సంఘములో పౌలు మరియు అతని సహచరులు నిష్కాపట్యముగా వారి ప్రేమను ప్రదర్శించుటను గూర్చి చదువుకొనబోవుచున్నాము.

**2కొరింథి 1:12-14ను 2కొరింథి 2:17 మరియు 2కొరింథి 4:2తో కలిపి చదువుడి. పౌలు యొక్క నిష్కాపట్యము ఏవిధంగా తన ప్రేమను బయలుపర్చెను?**

2కొరింథి 1:12-14లో పౌలు యొక్క సిద్ధాంతమును లేక వాదనను పరిచయము చేసి, తరువాత దానిని ఆ పత్రికంతటిలో అభివృద్ధి పరచెను. అతని నిష్కాపట్యము, అపొస్తలుడుగా పరిచయము చేసుకున్నపుడు అతని గూర్చి కొరింథీయులకు కొన్ని అనుమానములున్నందున వారు ఆయనను ప్రశ్నించడం మొదలు పెట్టారు. పౌలుకు స్థిరమైన మనస్తత్వము లేదని వారు తలంచి అపొస్తలుడుగా పౌలు పనికి రాడని భావించెను. వారు అడిగిన ప్రశ్నలకుబదులుగా పౌలు మరియు అతని సహచరులు చాలా నిష్కాపట్యముతో ప్రవర్తించారు.

పౌలు మరియు సహపనివారు వారి ప్రవర్తనను తెలియజేయుటకు రెండు మాటలు ప్రత్యేకంగా ఉపయోగించిరి. నిరాడంబరత మరియు నిష్కాపట్యము (2కొరింథి 1:12) "సిన్సియారిటి" అనే పదము గ్రీకు పదమైన "హేప్లోటెస్" అనే పదము నుండి వచ్చినది. ఈ పదమును వారు తమ వ్యక్తిగత మాటలలో నిష్కాపట్యముగాను అలాగే వారి ప్రవర్తనలో కూడా బహు జాగ్రత్తగా ఉండే విధముగా చూచుకొనుట ద్వారా వారి ఉద్దేశాలు పవిత్రమైనవిగా కనిపించినవి (ఎఫెసి 6:5; కొలస్స 3:22). తరువాత అదే పదమైన "సిన్సియారిటి" గ్రీకు పదమైన "ఎయలిక్రినియా" నుండి వచ్చినది. దాని భావము కూడా పవిత్రమైనవిగా కనిపించినవి.

కొరింథీయులు పౌలు యొక్క ఉద్దేశాలు చాలా స్పష్టంగా ఉండాలి, ఎట్టి పరిస్థితిలోను అనుమానాలకు తావు ఇవ్వకూడదని నొక్కి చెప్పుటకు గ్రీకు భాష నుండి వేర్వేరు రెండు పదములనుండి ఒకే భావము వచ్చే విధముగా ఉపయోగించెను. పౌలు నిరాడంబరత మరియు నిష్కాపట్యము వలన కొరింథీయులు ఎట్టి పరిస్థితిలోను అనుమానము పడకుండా ఉండే విధముగా పౌలు మరియు ఆయన తోటి పనివారు ప్రయత్నించారు. ఈ మాటలనే నవీన ఆంగ్ల భాష తర్జుమాలోని బైబిలులో "పవిత్రమైన మరియు నిష్కాపట్యమైనవి అని అవి దేవుని యొద్ద నుండే వచ్చినవని నమ్మిరి" (2కొరింథి 1:12) అదే వాక్యములో పౌలు ఇంకా ముందుకు వెళ్ళి "దేవుని యొక్క కృపను బట్టి ఆ పరిచర్య లక్షణములు వారికి అనుగ్రహింపబడెను" అని చెప్పెను.

అయితే పౌలు యెడల శత్రుత్వము చూపేవారు ఆయన మాటలకు తప్పుడు భావాలను ఆపాదించెను (2కొరింథి 1:13,14) అయితే పౌలు యొక్క ఉద్దేశాలు చాలా స్పష్టముగా ఉన్నవి. వాటిని అర్ధము చేసుకొనుట సులభమని అభయమిచ్చెను. "మరియు మన ప్రభువైన

యేసు యొక్క దినమందు మీరు మీకు ఏలాగో అలాగే మేము మీకును అతిశయకారణమై యుందుమని మీరు కొంతమట్టుకు మమ్మును ఒప్పుకొనియున్నారు" (2కొరింథీ 1:14).

**మీ ఉద్దేశాలు, మాట్లాడిన విషయాలు ఎంత నిష్కాపట్యముగా ఉన్నా వాటిని సవాలు చేస్తూ మిమ్ములను ప్రశ్నించిన విషయాలపై మీ అనుభవమేమి? దానిని బట్టి ఇతరులను ప్రశ్నించేటపుడు మీరు కూడా అంతే జాగ్రత్తగా ఉండాలని ఎందుకు మీరు హెచ్చరింపబడిరి?**

**మంగళవారం ఆగష్టు 25**

## ప్రేమ కొరకు ప్రణాళికలను మార్చుట

పౌలు యొక్క ఉద్దేశాలను, ఆయన ప్రేమను గూర్చి బోధించుటను కొరింథులో కొందరు అనుమానించారు. ఆయన చేయవలసిన ప్రయాణ ప్రణాళికలను మార్చుకొనుటకు గల ప్రత్యేకమైన కారణమును గూర్చి చదువుకొందుము (2కొరింథీ 1:15–2:4).

**1కొరింథీ 16:5–7 చదువుడి. ఆరంభములో పౌలు యొక్క ప్రణాళిక ఏమిటి?**

ముందు ఒకసారి పౌలు కొరింథులో ఉన్నాడు (1కొరింథీ 16:5,6) ఆ ప్రకారము రాబోయే శీతాకాలములో కొరింథులో గడపాలని ప్రణాళిక వేసుకొని తన ప్రయాణమును మాసిదోనియా మీదుగా కొరింథుకు రావాలని తలంచెను. కొరింథునుండి యూదయకు వెళ్ళి, ఆయన మాసిదోనియాలో ఉన్నపుడు ప్రోగు చేసిన చందాను ఇచ్చి, దానిని యెరూషలేములో ఉన్న పేదవారికి అందించే విధంగా ప్రణాళిక వేసుకున్నాడు. అయితే పౌలు కొరింథులో ఉండగా తిమోతి తీసుకొనివచ్చిన ఒక చెడు వార్తను బట్టి ఆయన తన ప్రణాళికను మార్చుకున్నాడు. (1కొరింథీ 4:17; 1కొరింథీ 16:10; 2 కొరింథీ 1:1).

తిమోతి చెప్పిన సమాచారమును బట్టి పౌలు ఏథెన్సు నుండి తిన్నగా కొరింథుకు వెళ్ళి, అక్కడ వారికున్న సమస్యలను గూర్చి చర్చించాలని తలంచెను. ఎఫెస్సు నుండి కొరింథు, కొరింథు నుండి మాసిదోనియా, మాసిదోనియా నుండి కొరింథుకు నుండి యూదయకు వెళ్ళాలనే ఒక నూతన ప్రయాణ ప్రణాళికను వెళ్ళి అక్కడ సిద్ధము చేసుకొనెను (2కొరింథీ 1:15,16). ఆయన ఎఫెస్సు నుండి కొరింథుకు వెళ్ళి, అక్కడ నుండి ఎఫెస్సుకు తిరిగి వచ్చెను. ఆయన ప్రణాళికలు మారిపోయినవి. ముందుగా ఊహించుకున్నట్లు వెంటనే తిరిగి ఆయన కొరింథుకు వెళ్ళలేదు. ఎందువలనంటే అంతకుపూర్వము కొరింథుకు వెళ్ళినపుడు అక్కడ ఆయన ఆశించిన ఫలితమును ఆయన చూడలేదు. అందుచేత ఆయన ఎఫెస్సు తిరిగి వచ్చి, అక్కడ నుండి కొరింథీయులకు పత్రిక వ్రాసి పంపించెను. మరొకసారి కొరింథు పట్టణము దర్శించి, అక్కడ పరిస్థితులు, అనుకూలముగా లేనప్పుడు వారితో విబేధించుటకన్నా ఆ సమయములో కొరింథుకు మరల వెళ్ళకపోవడం మంచిదని తలంచెను (2కొరింథీ 2:1,3).

పౌలు అంతకు పూర్వము కొరింథును దర్శించినపుడు వారితో ఆయనకు కొన్ని అపార్థాలు వచ్చినవి. కొంతమంది కొరింథీయులు ఆయన అంత నమ్మదగినవాడు కాదు. వారిని ఆయన ప్రేమించవలసినంతగా ప్రేమించలేదని ఆయన మీద నిందలు వేసారు (2కొరింథీ 1:17), ఈ నేరారోపణలకు ఆయన వారికి జవాబులనిస్తూ కొరింథీయుల నేత్రములను క్రీస్తు యొక్క సువార్తవైపు మళ్ళించెను. మంచి అవకాశము వచ్చినపుడు మరల

కొరింథీయులను దర్శించాలనే తలంపులు ఆయనలో చాలా బలముగా ఉన్నవి. దేవుడు తన జీవితములో ఏలాగైతే తన విశ్వాసమును బట్టి దేవుడు తన వాగ్దానాలను ఏలాగు నెరవేర్చెనో ఆలాగుననే పౌలు కూడా కొరింథీయులకు చేసిన వాగ్దానమును క్రీస్తు ద్వారా నెరవేర్చాలని ఆశించెను. (2కొరింథి 1:18-22) "దేవుని వాగ్దానాలు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే యున్నవి గనుక మన ద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయన వలన నిశ్చయములైయున్నవి (2కొరింథి 1:20).

ఆవిధంగా పౌలు యొక్క జవాబు, పరిస్థితులను బట్టి అవును లేక కాదని కాకుండా ఎల్లపుడు దేవుని పనికి అవును అనే జవాబు ఆయన యొద్ద ఉండేది (2కొరింథి 1:19).

**అందుచే కొరింథును దర్శించుటకు బదులు పత్రిక వ్రాసెను (2కొరింథి 2:4). పూర్వము వారిని దర్శించి బాధపడెను. మరోసారి దర్శించలేదు (2కొరింథి 1:24; 2కొరింథి 2:3) ఆయన మంచి ఉద్దేశాలను ఎంత సులువుగా అపార్థం చేసుకున్నారు.**

## బుధవారం ఆగస్టు 26

## క్షమించుట మరియు ప్రేమను పునరుద్ధాటించుట

రెండవసారి కొరింథీయులను దర్శించుటకు బదులుగా పౌలు ఎఫెస్సుకు తిరిగి వెళ్ళిన తర్వాత కఠినమైన పత్రికగా పిలువబడిన ఈ పత్రికను కొరింథీయులకు పంపించెను (2కొరింథి 2:3,4; 2కొరింథీ 7:8,12).

**2కొరింథి 7:5-13 చదువుడి. పౌలు వ్రాసిన పత్రికకు వచ్చిన ఫలితమేమి మరియు ఆ ఫలితమును బట్టి పౌలు ఏవిధంగా ప్రతిస్పందించెను?**

కొంతకాలము తరువాత పౌలు మరియు తీతు మాసిదోనియాలో కలుసుకున్నారు. పౌలు కొరింథీయులకు వ్రాసిన కఠినమైన పత్రికను చదివి వారిలో మంచి ఫలితములు కనబడినవని తీతు చెప్పిన వార్తను బట్టి పౌలుకు ఆనందము కలిగెను. అపొస్తలుని హృదయము ఉప్పొంగెను. అంతకు పూర్వము కొరింథులోని క్రైస్తవ సంఘములో కొందరు పౌలుకు వ్యతిరేకంగా ఉన్నారు. అయితే పౌలు వ్రాసిన ఆ పత్రికను చదివిన తరువాత ఆ క్రైస్తవ సంఘమంతయు పౌలు పక్షమున చేరిరి. మన నాయకులను సమర్థించుట ఎంత ప్రాముఖ్యమో ఆలోచించుడి. మనము క్రైస్తవ సంఘ సభ్యులముగా మన నాయకులను బలపరచిన యెడల వారు చేసే పని అంతకుముందుకన్నా సులభమవుతుంది.

**2కొరింథి 2:5-11 చదువుడి. ఇందులో ఉన్న కేంద్ర భావము ఏమిటి?**

ఈ వాక్యాలు మన సంఘములో ఉండవలసిన క్రమ శిక్షణను గూర్చి మాట్లాడుచున్నవి. విద్యావేత్తలు చర్చలలో పాల్గొంటూ 1కొరింథి 5:1-5లో పేర్కొనబడిన తప్పు చేసిన వ్యక్తి వావివరసలు లేని మనుష్యుడా లేక పౌలును ఆయన ప్రయాణ ప్రణాళికలను బట్టి, నిలకడలేని మరియు ఇతరుల యెడల దయలేనివాడా అని విమర్శించి ఇతర సంఘ సభ్యులను ప్రభావము చేసిన ఒక వ్యక్తి ఒక్కడేనా అనే విషయము వివరముగా గుర్తించలేకపోతున్నారు. సందర్భమును బట్టి రెండవ ఉద్దేశమును ఎక్కువగా బలపర్చుచున్నారు. ఏది ఏమైనా ఇక్కడ ప్రాముఖ్యముగా పాపములో ఉన్న సభ్యుడను సరియైన రీతిలో అతనికి జ్ఞానోదయము కలుగునట్లు వ్యవహరించాలి అనే విషయము స్పష్టముగా ఉన్నది.

ఈ వాక్యాల ప్రకారము సంఘములో క్రమశిక్షణ చర్యలు తీసుకునేటపుడు తప్పు చేసిన వ్యక్తిని క్షమించి, మారుమనస్సు కలిగించి తిరిగి పునరుద్ధరించబడవలెను. ఇది క్రమశిక్షణ యొక్క ఆశయమై యున్నది. ఆవిధముగా చేయుట ద్వారా, ఆ పాపికి ప్రేమను పునరుద్ఘాటించినట్లవుతుంది. (2కొరింథి 2:6-8, 10) ఈ వాక్యాలు ఇంకా కొంచెము ముందుకు వెళ్ళి సంఘములో క్రమశిక్షణ చర్యలు తీసుకునేటప్పుడు కొంత బాధ కలుగవచ్చును. అయితే పరిస్థితిని బట్టి అది అవసరమే. ఏది ఏమైనా సదుద్దేశముతో తీసుకొనే క్రమశిక్షణ చర్యలు కృప చూపించే విధముగా ఉండాలి. కొన్ని సంఘాలు బాహాటముగా సంఘ సభ్యులు పాపము చేయుచున్నను, సంఘము సరియైన నివారణ చర్యలతో కూడిన క్రమశిక్షణ తీసుకొనవలసియుండగా, కొన్ని సంఘాలు అసలు అటువంటి విషయాలను పట్టించుకొనకపోవడము జరుగుతుంది. అట్టి క్రమశిక్షణ చర్యలను తీసుకొనవలసి యుండగా, కొన్ని సంఘాలు అసలు అటువంటి విషయాలను పట్టించుకొనకపోవడము జరుగుతుంది. అట్టి క్రమ శిక్షణ చర్యలను తీసుకొనవలసి వచ్చినపుడు కొన్ని సంఘములైతే చాలా కఠినమైన నియమములను పెట్టి క్షమించకుండా చాలా దురుసుగా చర్యలు తీసుకుంటారు. పాపమును తప్పనిసరిగా క్రమశిక్షణ క్రిందకు తీసుకురావాలి. అయితే అది ప్రేమతో వ్యవహరిస్తూ సంఘము వారిలో మారు మనస్సు కలుగులాగున ప్రోత్సహించవలెనని పౌలు హెచ్చరించాడు. (2కొరింథి 2:8; 2:4).

**కొరింథులో ఉన్న క్రైస్తవ సంఘము నేరము చేయు వారిని ప్రేమించవచ్చును (2కొరింథు 2:8) ఎందువలనంటే, అది దేవుని ప్రేమ యొక్క లక్ష్యమైయుంది. అదే పౌలు కూడా అలవర్చుకున్నాడు. ప్రేమను గూర్చి ఇది మనకు ఏమి బోధించింది?**

## గురువారం ఆగష్టు 27

## క్రీస్తునందు విజయోత్సవం

**2కొరింథి 2:12,13 చదువుడి. వారికి కఠినమైన పత్రికను వ్రాసిన తరువాత పౌలు ఎక్కడికి వెళ్ళెను? అక్కడ ఏమి చేసెను?**

తీతు కొరకు ఎదురు చూస్తున్నపుడు పౌలు యొక్క హృదయము వ్యాకులము చెందియున్నది (2కొరింథి 7:5,6) వ్యాకులముగా యున్న ఆ పరిస్థితుల్లో కూడా యేసును గూర్చి మాట్లాడుట ఆపలేదు (2కొరింథి 2:12) పౌలు యేసును అమితముగా ప్రేమించెను. ఆ సమయములో తాను కొరింథీయులకు వ్రాసిన పత్రిక ప్రభావము వారి మీద ఏవిధముగా ఉన్నది? మరియు దానివలన కలుగు ఫలితమేమిటో పౌలుకు ఇంకను ఏమియు తెలియదు. తీతును చూడాలని చాలా ఆతృతగా ఉన్నది. కొరింథీయులు ఆయన వ్రాసిన పత్రికను చదివి ఏవిధముగా స్పందించారో, మరియు దానివలన కల్గిన ఫలితమేమిటో తెలుసుకోవాలని ఆశపడుచున్నాడు.

త్రోయలో పౌలు యొక్క పని విజయవంతమైనది. అయితే అక్కడ ఆయన ఎక్కువ కాలము ఉండలేకపోయెను. అన్ని క్రైస్తవ సంఘాల యొక్క, ముఖ్యముగా, కొరింథు సంఘ సంరక్షణ బాధ్యతలు ఆయన మీద ఉన్నవి. ఆ విషయములో ఆ హృదయము భారముగా

ఉన్నది. త్రోయలో తీతును కలవాలనియు, వ్రాసిన హెచ్చరికలు, సలహాలతో కూడిన పత్రిక వలన కొరింథులో ఉన్న సంఘము ఏలాగు స్వీకరించెనో తెలుసుకొనుటకు వేగిరపడుచున్నాడు. ఈ విషయములో పౌలు కొంత నిరుత్సాహము చెందెను. నా మనస్సులో నెమ్మది లేదు. ఆ అనుభవమును దృష్టిలో పెట్టుకొని ఆవిధముగా వ్రాసెను. "నా సహోదరుడైన తీతును నేను ఇంకను చూడలేదు. అందుచేత ఆయన త్రోయను విడిచి మాసిదోనియాకు వెళ్ళిపోయెను. అక్కడ ఫిలిప్పీ యొద్ద తిమోతిని కలిసెను" -ఎలెన్ జి వైట్, అపో.కార్య పుట 323.

**2కొరింథి 2:14-17 చదువుడి. మాసిదోనియాలో తీతును కలిసినప్పుడు, కొరింథీయులు ఆయన వ్రాసిన పత్రికకు చాలా అనుకూలముగా స్పందించారని తెలుసుకున్నపుడు ఆయన స్పందన ఏమైయుండెను?**

ఆనందంలో ఉప్పొంగిపోయి పౌలు "దేవుడు ఎల్లపుడు మనలను క్రీస్తునందు విజయోత్సవములో నడిపిస్తాడని రూఢి పరచెను" (2కొరింథి 2:14) అది ఎంత ప్రోత్సాహకరమైన వాక్యము. క్రీస్తు యొక్క సన్నిధితో నిండిన హృదయము చక్కని సువాసనను వెదజల్లుచున్నది. "క్రీస్తు యొక్క జ్ఞానమనే సువాసనతో ఆ ఆవరణమంత నిండియున్నది" (2కొరింథి 2:14) .

ఎంతో బాధతో వ్రాసిన పత్రిక మంచి ఫలములను ఫలించింది. మంచి పంటను కోయుటకు సిద్దముగా ఉన్నది (2కొరింథి 7:5-9) పౌలు తన పూర్ణ హృదయముతో క్రీస్తు యొక్క అపొస్తలుడుగా తన విశ్వాసమును పునరుద్ఘాటించెను (2కొరింథి 2:17; 2కొరింథి 1:12) ఈ వాక్యాల ప్రకారము విశ్వాసియైన క్రీస్తు సేవకుని మరియు ఒక అబద్ధ క్రీస్తు సేవకుని ఎట్లు గుర్తించగలము, రెండవ కోవకు చెందిన బోధకుడు తన స్వప్రయోజనముల కొరకు పని చేయును.అయితే అటువలె మొదటి కోవకు చెందిన బోధకుడు దేవుని వాక్యమును బోధించుచు క్రీస్తు కొరకు హృదయపూర్వకమైన ప్రేమ కలిగి ఉంటాడు.

**మీరు చేసే ప్రతి పనిలో మిమ్ములను ప్రోత్సహించేది ఏమిటి? ముఖ్యముగా యేసు నామములో మీరు పని చేయుచున్నపుడు మిమ్ములను ప్రోత్సహించేది ఏమిటి?**

## శుక్రవారం ఆగష్టు 28

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్ అపొస్తలుల కార్యములు నుండి వర్తమానమును శ్రద్దగా విను. పుటలు 323-334 చదువుడి.

గొప్ప వేదనలను భరించినవారు సాధారణముగా బాధలను ఎదుర్కొనుచున్న వారికి ఆదరణను కలుగజేస్తారు. వారు ఎక్కడికి వెళ్ళినా ఇతరులకు వెలుగును ప్రసాదిస్తారు. అట్టివారు వారు ఎదుర్కొనే బాధల వలన శిక్షింపబడుదురు. సంతోషముగా వాటిని భరిస్తారు. ఎన్ని కష్టాలు ఎదురైనా వారికి దేవుని మీద నమ్మకము చెదిరిపోదు గాని, మరింత దగ్గరగా దేవుని యొక్క సంరక్షించే ప్రేమ యొద్దకు చేరుదురు. సున్నితమైన దేవుని సంరక్షణకు వారు సజీవ సాక్ష్యములు" -ఎలెన్ జి వైట్, ఆశ్చకర్యమైన దేవుని కృప, పుట 122.

సమర్పణతో కూడిన క్రైస్తవ జీవితము ఎల్లపుడు వెలుగును ప్రసరిస్తూ ఆదరణను మరియు సమాధానమును పంచి పెట్టుదురు. పవిత్రత భావము, నేర్పరితనము, నిరాడంబరత్వము మరియు ఉపయోగకరముగాను ఉంటారు. స్వప్రయోజనమును ఆశించనటువంటి ప్రేమను వారికున్న పలుకుబడిని పరిశుద్ధ పరచి దానిని ఎల్లపుడు స్వాధీనములో ఉంచుకొనును. ఆ జీవితమును క్రీస్తు సంపూర్ణముగా తన స్వాధీనములో ఉంచుకొని, వారు ఎక్కడికి వెళ్ళినా వెలుగు మార్గమును వేస్తారు – ఎలెన్ జి వైట్, దేవుని ఆశ్చర్యకరమైన కృప, పుట 122.

“క్రైస్తవ సంఘాలలో తప్పులను మరియు చెడు ప్రవర్తనను గద్దించవలసిన అవసరమును అపొస్తలుడైన పౌలు కనుగొనెను. అయితే ఆయన ఆ పని చేసేటప్పుడు తన మీద స్వాధీనమును కోల్పోలేదు. ఆయన చేసిన గద్దింపునకు గల కారణమును నేరము చేసిన వారికి వివరించేవాడు. తప్పు చేసే వారికి పౌలు ఒక స్నేహితుడు వంటివాడు అనే అభిప్రాయము వారిలో కలిగించేవాడు. వారికి బాధను కలుగజేయుటకు వేరే వారొకరి బాధను అనుభవించాడు. వారి మనస్సులలో ఉన్న అభిరుచులతో ఆయన అభిరుచులను జత చేసేవాడని వారిని ఒప్పించేవాడు” –ఎలెన్ జి వైట్, వ్యాఖ్యానములు ఎస్‌డిఎ బైబిలు, వ్యాఖ్యానము సంపుటి, పుట 1094.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. 2కొరింథి 2:1–14లో పౌలు నమ్మకముతో తాను చేసే పరిచర్యను సమర్థించుకొనేవాడు. సువార్త పరిచర్యలో ఈ లక్షణము ఎందువలన ప్రాముఖ్యము?
2. పౌలు తాను చేయవలసిన ప్రయాణమునకు సంబంధించిన ప్రణాళికలను అవసరాన్ని బట్టి మార్చుకొనేవాడని తెలుసు. ప్రయాణపు ప్రణాళికలను ఎందుకు మార్చుకొనవలెను?
3. పౌలు చేసిన సువార్త పరిచర్యలో ఎన్నోసార్లు ఆందోళనకు మరియు ఉద్రేకమునకు గురయ్యేవాడు. సంఘ సభ్యులు వారి యొక్క పరిచర్యలో కొంచెము విరామము తీసుకొనుట ఎందుకు అవసరము?
4. పౌలు పరిచర్య చేసేటపుడు ఆందోళనకు గురయ్యేవాడు (2కొరింథి 2:13) క్రీస్తునందు సువార్త పరిచర్యను విజయముగా పరిగణించేవాడు (2కొరింథి 2:14) అదే సమయములో ఆయన తన బలహీనతను గూర్చి, తనకున్న బలమును గూర్చి ఎందుకు మాట్లాడేవాడు? మనమేమి చేయగలము?

❋✶❋